చెన్నై | శుక్రవారం | ఆగస్టు | 30 | 2019
సాక్షి

## రక్తదాన శిబిరం



చెన్నై, పోరూరులో గల శ్రీరామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్‌లో గురువారం రోటరీ డిస్ట్రిక్ట్ 3232 ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. దీనిని రాష్ట్ర గవర్నర్ బన్వరిలాల్ పురోహిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ రక్తదానం ఉదాత్తమైన కార్యమని, బ్లడ్‌బ్యాంకులు, ఆసుపత్రులు రక్తాన్ని, క్షుణ్ణంగా పరిశీలించి శాస్త్రీయ పద్ధతిలో భద్రపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రొటేరియన్ జె.చంద్రమోహన్, రొటేరియన్, వైస్ చాన్సలర్ డాక్టర్ పి.వి.విజయరాఘవన్ పాల్గొన్నారు. - టీ.నగర్